తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం - 08 - అక్టోబర్ - 2026 | సంపుటి : 4 | సంచిక : 125 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# ఉపాధి హామీ పనులకు భారీ స్పందన

- ఒక్కరోజే 2.54 లక్షల మంది కూలీల హాజరు
- గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భరోసా
- ఉపాధి అవకాశాల విస్తరణకు చర్యలు
- సమీక్షలు నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ పనులు తగ్గుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంతో కూలీల హాజరు గణనీయంగా పెరిగింది. అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పనులపై గ్రామీణ ప్రజలు పెద్దఎత్తున ఆసక్తి చూపుతున్నారు. మంగళవారం ఒక్కరోజే 2,54,812 మంది కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. వీబీ-జీ రామ్ జీ అమలు ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో నమోదైన అత్యధిక రోజువారీ కూలీల హాజరు ఇదేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల ఈ స్థాయిలో స్పందన లభించినట్లు అధికారులు తెలిపారు.

మిగతా 2 లో..






# సోలార్ మోడల్ గ్రామంగా అభివృద్ధి

- పీచుపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజా పాలనలో గ్రామ పర్యటన.. వినతులు స్వీకరించి సమస్యలపై ఆరా
- మౌలిక వసతుల కల్పనకు హామీ

**పీచుపల్లి, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**

'పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా పీచుపల్లి గ్రామాన్ని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై స్థానికులతో చర్చించి వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజా పాలన ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వం చేరువవుతోందని పేర్కొన్నారు. పీచుపల్లిని సోలార్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి ఇంటి ముందు సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని విద్యుత్ ఆదాతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్‌పామ్ సాగు,

మిగతా 2 లో..

# మోదీ ప్రజాసేవకు నివాళి

- సేవా జ్యోతి కలశ యాత్రలో పాల్గొన్న ఎంపీ
- అల్వాల్‌లో ఘనంగా సేవా సంకల్ప కార్యక్రమం
- - వికసిత భారత్ లక్ష్యాలపై పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా అల్వాల్‌లో నిర్వహించిన వికసిత భారత్ సేవా జ్యోతి కలశ యాత్రలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శోభా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించిన అనంతరం సేవా జ్యోతి కలశ యాత్రను ప్రారంభించారు. శోభా గార్డెన్స్ నుంచి

మిగతా 2 లో..





# గ్రామాభివృద్ధికి కట్టుబాటు

- ప్రజల సమస్యలు తెలుసుకున్న పొన్నం
- మహిళా సంఘాలకు రుణాల పంపిణీ
- అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

**రామంచ, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**

"పల్లె పల్లెకు పొన్నమన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రామంచ గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని

మిగతా 2 లో..



# హరీశ్‌రావుకు జూపల్లి కౌంటర్

- వాస్తవాలు తెలుసుకుని విమర్శించాలి
- మద్యం అమ్మకాలపై గణాంకాలతో వివరణ
- బీఆర్ఎస్ పాలనపై విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా స్పందించారు. ఒక పత్రికలో పొరపాటుగా ప్రచురితమైన అంశాన్ని ఆధారంగా చేసుకుని

మిగతా 2 లో..



# డీ.ఈ.షా ఇండియా 30వ వార్షికోత్సవం

- హైదరాబాద్‌లో కొత్త కార్యాలయ ప్రకటన
- వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తామన్న మంత్రి
- సంస్థకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**

డీ.ఈ. షా ఇండియా సంస్థ 30వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని సంస్థ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. వేడుకల్లో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రపంచ స్థాయి సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని తెలిపారు. పరిశ్రమలు, సేవారంగ సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని పేర్కొన్నారు.

మిగతా 2 లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఉపాధి హామీ పనులకు భారీ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

గత ఐదేళ్ల అక్టోబర్ నెల గణాంకాలను పరిశీలిస్తే ఈ పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. 2025 అక్టోబర్‌లో రోజుకు సగటున 24,750 మంది మాత్రమే పనులకు హాజరవగా, 2026 అక్టోబర్‌లో ఈ సంఖ్య 2.16 లక్షలకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే రోజువారీ సగటు కూలీల హాజరు అనేక రెట్లు పెరగడం గమనార్హమని అధికారులు పేర్కొన్నారు. వ్యవసాయ పనులు తగ్గుతున్న పరిస్థితుల్లో గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భద్రత కల్పించేందుకు ఉపాధి హామీ పనులను మరింత విస్తరించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పని కోరుతున్న ప్రతి కుటుంబానికి త్వరితగతిన ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

గ్రామాల్లో పని కోరుతున్న కూలీలను గుర్తించి అందుబాటులో ఉన్న పనుల వివరాలను తెలియజేయాలని మంత్రి సూచించారు. వేజ్ సీకర్ల సంఖ్యను మరింత పెంచేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు నిరంతరంగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగా ఉపాధి హామీ కార్డులు కోరుతున్న వారికి 15 రోజుల్లోపు కార్డులు జారీ చేయాలని మంత్రి సీతక్క అధికారులకు స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, పేద కుటుంబాల ఆర్థిక స్థిరత్వం కోసం ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

# మోదీ ప్రజాసేవకు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

శివాజీ చౌక్, కానజిగూడ పెట్రోల్ బంక్ వరకు యాత్ర కొనసాగింది. యాత్రలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మోదీ అందిస్తున్న నాయకత్వం స్ఫూర్తిదాయకమని అన్నారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా మోదీ 25 ఏళ్ల ప్రస్థానం దేశ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీవీఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాల ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ సేవా జ్యోతి కలశ యాత్ర స్థానికంగా విశేష స్పందన పొందింది. దేశాభివృద్ధి, సేవా భావం, ప్రజల భాగస్వామ్యంతో వికసిత భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

# సోలార్ మోడల్ గ్రామంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాడి పరిశ్రమ, పశుపోషణ వంటి అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు విభిన్న మార్గాలను అనుసరించాలని సూచించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రైతుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, ప్రతి పొలంలో పంటకుంటలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. నీటి సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామస్థుల భాగస్వామ్యం అవసరమన్నారు. గ్రామంలోని రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, సౌర వీధి దీపాలు, వ్యవసాయ రహదారులు తదితర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. పీచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామాభివృద్ధికి కట్టుబాటు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గ్రామ పర్యటన సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు రూ.40 లక్షల బ్యాంకు అనుసంధాన రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రామంచ గ్రామ అభివృద్ధికి రూ.5.24 కోట్ల విలువైన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రామంచ-ములకనూరు రహదారి అభివృద్ధికి రూ.3.60 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే మూడు చెరువుల మత్తడి నీరు దాటే ప్రాంతాల్లో కల్వర్టులు, రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామ ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని వివరించారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, తాగునీటి సరఫరా, రహదారులు, మురుగు నీటి పారుదల వంటి రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రామంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డీ.ఈ.షా ఇండియా 30వ వార్షికోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

డీ.ఈ. షా ఇండియా మూడు దశాబ్దాలుగా సాధించిన విజయాలను మంత్రి అభినందించారు. సాంకేతికత, ఆర్థిక సేవలు, పరిశోధన రంగాల్లో సంస్థ విశిష్టమైన సేవలు అందిస్తోందని అన్నారు. హైదరాబాద్‌ను తమ అభివృద్ధి కేంద్రంగా ఎంచుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. కొత్త కార్యాలయం ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థల విస్తరణతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు లభిస్తుందని చెప్పారు. యువతకు నైపుణ్యాధారిత ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

హైదరాబాద్ ఇప్పటికే సాంకేతిక, ఆవిష్కరణల కేంద్రంగా గుర్తింపు పొందిందని శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు నగరాన్ని తమ కార్యకలాపాల కేంద్రంగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన మానవ వనరులు హైదరాబాద్ ప్రత్యేకతగా నిలుస్తున్నాయని వివరించారు. డీ.ఈ. షా ఇండియా బృందానికి మంత్రి మరోసారి అభినందనలు తెలియజేశారు. సంస్థ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఇలాంటి సంస్థల భాగస్వామ్యం మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్మ్ రెజ్లింగ్‌లో రాధికకు కాంస్య పతకం

- డీజీపీ అభినందనలు
- తెలంగాణ పోలీసులకు గర్వకారణం
- జాతీయ స్థాయిలో ప్రతిభకు గుర్తింపు

**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** 75వ అఖిల భారత పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్ క్రీడా పోటీలలో మహిళల 90 కిలోలకు పైబడిన విభాగం ఆర్మ్ రెజ్లింగ్ పోటీలో తెలంగాణ పోలీసు శాఖకు చెందిన మహిళా పోలీసు కానిస్టేబుల్ జి. రాధిక కాంస్య పతకం సాధించారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీలలో రాధిక చూపిన ప్రతిభ రాష్ట్ర పోలీసు శాఖకు గౌరవాన్ని తీసుకువచ్చింది. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఆమె సాధించిన విజయం ఇతర సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. కఠోర సాధన, పట్టుదల, అంకితభావంతో ఈ ఘనతను అందుకున్న రాధికను సహచరులు అభినందించారు. ఈ విజయంపై తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా స్పందించి రాధికకు అభినందనలు తెలిపారు. పోలీసు శాఖలో పనిచేస్తూనే క్రీడా రంగంలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీసు సిబ్బందిలో ఎన్నో ప్రతిభావంతులు ఉన్నారని, వారికి తగిన అవకాశాలు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించే సామర్థ్యం ఉందని అన్నారు. రాధిక విజయం తెలంగాణ పోలీసు శాఖలోని క్రీడా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందని కొనియాడారు.



తెలంగాణ పోలీస్ క్రీడల వార్షిక ప్రణాళికను అఖిల భారత పోలీస్ క్రీడల ప్రణాళికతో అనుసంధానం చేయడం వల్ల సిబ్బందికి విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని డీజీపీ తెలిపారు. గతంతో పోలిస్తే ఇప్పుడు మరింత మంది సిబ్బంది వివిధ క్రీడల్లో పాల్గొనే అవకాశం పొందుతున్నారని చెప్పారు. క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతోందని పేర్కొన్నారు. ఇది ఉద్యోగ నిర్వహణలో కూడా సానుకూల ఫలితాలు ఇస్తోందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన క్లస్టర్ విధానం వల్ల వివిధ క్రీడాంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని అధికారులు తెలిపారు. ఈ విధానం ద్వారా క్రీడాకారులు ముందుగానే తమ పోటీల గురించి తెలుసుకుని సమగ్రంగా సాధన చేసుకునే అవకాశం పొందుతున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన సమయాన్ని కేటాయించుకోవడంతో పాటు శిక్షణను మెరుగుపరుచుకునే అవకాశాలు కూడా పెరిగాయని పేర్కొన్నారు. దీని ఫలితంగానే తెలంగాణ పోలీసు సిబ్బంది జాతీయ వేదికలపై మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు.

రాధిక సాధించిన కాంస్య పతకం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా మొత్తం తెలంగాణ పోలీసు శాఖకు గర్వకారణమని క్రీడా విభాగం అధికారులు తెలిపారు. మహిళా సిబ్బంది కూడా అన్ని రంగాల్లో సమానంగా రాణించగలరనే విషయాన్ని ఆమె నిరూపించారని అన్నారు. క్రీడా రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు శాఖ తీసుకుంటున్న చర్యలకు ఈ విజయం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. యువ సిబ్బందికి రాధిక ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని తెలంగాణకు మరిన్ని పతకాలు సాధించాలని డీజీపీ ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న సిబ్బందికి శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధన ఉంటే ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమని రాధిక విజయం మరోసారి నిరూపించిందని తెలిపారు. ఆమెకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని పోలీసు శాఖ అధికారులు, సహచరులు శుభాకాంక్షలు తెలిపారు.

# హరీశ్‌రావుకు జూపల్లి కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు తొందరపాటుతో విమర్శలు చేశారని పేర్కొన్నారు. తాను ఎక్కడా శ్రీశైలం నీటిని బీర్ల తయారీకి వినియోగిస్తామని చెప్పలేదని స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టుకు శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి నీటిని మళ్లిస్తే తెలంగాణకు ప్రయోజనం ఉంటుందని మాత్రమే చెప్పానని వివరించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని జూపల్లి అన్నారు. ఎల్‌నినో ప్రభావం, మద్యం అమ్మకాలు వంటి వేర్వేరు అంశాలను ముడిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వాస్తవాలను తెలుసుకోకుండా విమర్శలు చేయడం బాధ్యతాయుత రాజకీయాలకు తగదని పేర్కొన్నారు.

మద్యం అమ్మకాల అంశంపై బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే ప్రధాన బాధ్యత అని మంత్రి ఆరోపించారు. అధికారిక గణాంకాల ప్రకారం 201415లో తెలంగాణలో మద్యం అమ్మకాల విలువ రూ.8,846 కోట్లు ఉండగా, 202223 నాటికి అది రూ.35,145 కోట్లకు చేరిందని తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో మద్యం అమ్మకాలు రూ.26,299 కోట్లు పెరిగి దాదాపు 297 శాతం వృద్ధి చెందాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి భిన్నంగా ఉందని జూపల్లి వివరించారు. 202324లో రూ.36,493 కోట్లుగా ఉన్న మద్యం అమ్మకాల విలువ 202526 నాటికి రూ.40,209 కోట్లకు చేరిందని తెలిపారు. ఈ పెరుగుదల కేవలం 10 శాతం మాత్రమేనని పేర్కొంటూ బీఆర్‌ఎస్ చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ఖజానాను నింపింది ఎవరో ప్రజలకు తెలుసని మంత్రి వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో మద్యం విక్రయాలను భారీగా పెంచిన బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఆశ్చర్యకరమని అన్నారు. గణాంకాలు, అధికారిక లెక్కలు తమ వాదనకు బలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలు చేయడం కంటే ప్రజలకు నిజాలు చెప్పడం అవసరమని జూపల్లి కృష్ణారావు సూచించారు. తాను గణాంకాలతో మాట్లాడుతున్నానని, ఈ అంశంపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని మంత్రి వ్యాఖ్యానించారు.

# నీటి వృథాపై కఠిన చర్యలు

- హోటల్‌కు రూ.20 వేల జరిమానా
- జూబ్లీహిల్స్‌లో జలమండలి తనిఖీలు
- నీటి సంరక్షణకు ఎండీ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** విలువైన నీటి వనరులను అనవసర అవసరాలకు వినియోగిస్తూ వృథా చేసిన ఘటనపై జలమండలి అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లోని ఓ హోటల్ ప్రాంగణంలో నీటిని అధికంగా వినియోగించి శుభ్రపరిచినట్లు గుర్తించి రూ.20 వేల జరిమానా విధించి వసూలు చేశారు. నీటి వనరుల సంరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని జలమండలి స్పష్టం చేసింది. జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రాంతంలో పర్యటిస్తుండగా రోడ్ నంబర్ 45లోని ప్లాట్ నంబర్ 775 జీలో ఉన్న 'అనగనగా' హోటల్ ప్రాంగణాన్ని నీటితో శుభ్రం చేస్తూ వృథా చేస్తున్న దృశ్యాన్ని గమనించారు. తాగునీటి కొరత పరిస్థితులు ఉన్న సమయంలో ఇలాంటి చర్యలు ఆందోళనకరమని ఆయన అభిప్రాయపడ్డారు. వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నీరు అత్యంత విలువైన సహజ వనరని, దానిని బాధ్యతారహితంగా వినియోగించడం సమాజానికి నష్టం కలిగిస్తుందని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాంగణాలు, రహదారులు లేదా ఇతర ప్రాంతాలను శుభ్రం చేయడానికి తాగునీటిని లేదా సరఫరా నీటిని అధికంగా వినియోగించడం తగదన్నారు. నీటి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఎండీ ఆదేశాల మేరకు జలమండలి అధికారులు సంబంధిత నిర్వాహకురాలు కె. గాయత్రి రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అనంతరం నిబంధనల ప్రకారం రూ.20 వేల జరిమానా విధించి ఆ మొత్తాన్ని వసూలు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

నగరంలో నీటి వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తాగునీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. నీటిని అనవసరంగా వినియోగిస్తున్నట్లు గుర్తించిన వ్యక్తులు, సంస్థలపై జరిమానాలతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు, పెరుగుతున్న జనాభా అవసరాల నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును ఆదా చేయాల్సిన అవసరం ఉందని జలమండలి పేర్కొంది. నీటి వనరులను పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు భద్రమైన నీటి నిల్వలను అందించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా నీటి పొదుపు చర్యలు చేపట్టి నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని జలమండలి పిలుపునిచ్చింది.

# పోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

- మైనర్ సమ్మతి చట్టబద్ధం కాదన్న ఎస్పీ
- లైంగిక దాడి కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తీర్పు
- రూ.20 వేల జరిమానా కూడా విధింపు

**మెదక్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికను నమ్మించి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు కఠిన శిక్ష విధించింది. శంకరంపేట ఆర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో బాధితురాలు 16 ఏళ్ల బాలిక కావడంతో పోక్సో చట్టం కింద విచారణ జరిగింది. బాలికను ప్రేమ పేరుతో మోసగించి లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలడంతో పోలీసులు పకడ్బందీగా కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు సాక్ష్యాధారాలు సమర్పించారు. విచారణ అనంతరం నిందితుడిపై ఆరోపణలు రుజువైనట్లు కోర్టు నిర్ధారించింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మైనర్ బాలిక అంగీకారం చట్టబద్ధమైన సమ్మతిగా పరిగణించబడదని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలబాలికల విషయంలో పోక్సో చట్టం అత్యంత కఠినంగా అమలవుతుందని తెలిపారు. బాలల హక్కులు, భద్రత విషయంలో రాజీకి తావులేదన్నారు. పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి కేసుల్లో బాధిత కుటుంబాలు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బాలల రక్షణ కోసం తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. పిల్లలకు మంచి, చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించడంతో పాటు అనుమానాస్పద పరిస్థితులను వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థలు కూడా బాలల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, సమర్థవంతమైన న్యాయపోరాటం ద్వారా బాధితులకు న్యాయం అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని ఎస్పీ తెలిపారు. ఈ తీర్పు బాలలపై నేరాలకు పాల్పడే వారికి హెచ్చరికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు ఘన నివాళి

- వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్రలో బీజేపీ శ్రేణుల ఉత్సాహం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి సందేశం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం
- భారీగా తరలివచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు



**కరీంనగర్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల సుదీర్ఘ, నిస్వార్థ ప్రజాసేవను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ బండి సంజయ్ కుమార్ పాల్గొని పార్టీ శ్రేణులకు స్ఫూర్తినిచ్చారు.
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ గారు వర్చువల్ విధానంలో అందించిన సందేశాన్ని కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ, దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రతి కార్యకర్తకు ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు.
బండి సంజయ్ కుమార్ పాల్గొనడంతో కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ప్రజాసేవే బీజేపీ లక్ష్యమని పార్టీ నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బండారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు శ్రీ సాయిని మల్లేశం, కరీంనగర్ మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డల సంక్షేమమే అంగన్వాడీల లక్ష్యం

- అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి



**భీమదేవరపల్లి, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** తల్లి, బిడ్డల సంక్షేమం కోసం అంగన్వాడీలు విశేష సేవలు అందిస్తున్నాయని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి అన్నారు. బుధవారం ముల్కనూర్ అంగన్వాడీ 1 కేంద్రంలో పోషణ వారోత్సవాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు, విటమిన్లు లభించే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యమనే భావనతో తల్లిదండ్రులు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. శిశువుల రోగనిరోధక శక్తి పెంపునకు తల్లిపాలు ఎంతో ముఖ్యమన్నారు.
సీడీపీఓ స్వరూపరాణి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలను ఉప్పునీటితో శుభ్రంగా కడిగి వండుకోవాలని సూచించారు. ఏడు నెలలు పైబడిన చిన్నారులకు తేలికపాటి అనుబంధ ఆహారం అందించాలని తెలిపారు. మూడేళ్లలోపు పిల్లలకు అందించే ఆహారపు అలవాట్లు భవిష్యత్తులో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.
అనంతరం పోషకాహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పారిజాతం, ఏఎన్ఎంలు కళ, వనజ, స్వరూప, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొలిమికుంటలో సంక్షేమ పథకాల పంపిణీ

- లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలు, చెక్కుల పంపిణీ
- రూ.3.35 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొలిమికుంట నుంచి మల్లికార్జున స్వామి దేవాలయం మీదుగా మల్లన్నపల్లె వరకు రూ.3.35 కోట్ల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ నూతన కార్యవర్గానికి ఘన సత్కారం

- సమాజ సేవలో రెడ్ క్రాస్ పాత్ర అభినందనీయం: అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** సమాజ సేవలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవల ద్వారా ఎంతో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నూతన కార్యవర్గం చేపట్టే పలు సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలవాలని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన అధ్యక్షులుగా సంఘం లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, కోశాధికారిగా జి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కే. మహేశ్వర్, ఎ. మునిందర్, సిహెచ్. సురేష్, కే. అన్నారెడ్డి, కే. మనోహర్ రావు, ఆర్. శ్రీనివాస్, ఎం. రాకేష్, పి. విద్యాసాగర్, హనుమండ్ల రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి



**వరంగల్,అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):** వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 29వ డివిజన్ రాజీవ్ గాంధీ రామన్నపేటలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కేంద్రాన్ని మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ 29వ డివిజన్ పరిధిలో డిగ్రీ, బీటెక్, డిప్లొమా విద్యార్హతలు కలిగిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు కేంద్రానికి వచ్చి నమోదు చేసుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కన్వీనర్లు, బూత్ స్థాయి ఏజెంట్ల వద్ద కూడా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సిద్ధాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడిచర్ల ప్రసాద్, రాచర్ల రాము, ఎండీ షఫీ, తాళ్లపల్లి రమేష్, రాచర్ల జగన్, గట్టు చందు, పూజారి కుమారస్వామి, ఇజగిరి భీమరాజ్, మాల్వే రాజు, బుస శేఖర్, ఎండీ జావిద్, ఎస్కే రహమాన్, నాగమణి, పూజారి సారంగం, సూరం గోపి, వెంకన్న, కొండ శ్రీనివాస్, ముప్పకాంతయ్య, వడిచర్ల దత్తు, బుస రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఖాసింపేటలో వీఓ భవనం ప్రారంభం



- ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం ఖాసింపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన వీఓ భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన భవనం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, సమీపంలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సౌకర్యాల కోసం చేపడుతున్న పనులను వేగవంతం చేస్తామని, ఖాసింపేట గ్రామ ప్రజల అవసరాల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.
అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. చిన్నారులతో ముచ్చటించి, వారి అభ్యసన పరిస్థితులను తెలుసుకున్నారు. అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# ప్రజాసేవలో రెడ్‌క్రాస్ మరింత ముందుకు సాగాలి



- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి,అక్టోబర్07(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా పోతుల అమరేందర్, వైస్ చైర్మన్‌గా డాక్టర్ ప్రియాంక, స్టేట్ ఎంసీఎల్‌గా స్వామి, కోశాధికారిగా విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యుడు అరవింద్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో రెడ్‌క్రాస్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. రక్తదాన కార్యక్రమాలు, వైద్య సేవలు, ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో చేపట్టే సహాయక కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని జిల్లా నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా పోతుల అమరేందర్ విజయవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తరించాలని ఆయన సూచించారు.



# నూతన మండల విద్యాధికారి శాంతన్నకు ఘన సన్మానం

**పెద్దమందడి,అక్టోబర్7(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శాంతన్నను పెద్దమందడి తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించి సన్మానించారు. ఈ సందర్భంగా తపస్ మండల శాఖ నాయకులు శాంతన్నను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పెద్దమందడి మండలంలో విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల ప్రగతికి నూతన మండల విద్యాధికారి శాంతన్న కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల శాఖ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నూతన మండల విద్యాధికారి శాంతన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## 108 లైఫ్ సేవియర్ అవార్డుకు కుంట రవి ఎంపిక



**వేలేరు, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన కుంట రవి 108 అంబులెన్స్ సేవల్లో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మకమైన 108 లైఫ్ సేవియర్ అవార్డుకు ఎంపికయ్యారు.

అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందిస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలను గుర్తిస్తూ తెలంగాణ 108-జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఈ అవార్డును ప్రకటించింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య చేతుల మీదుగా కుంట రవి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు రవిని అభినందిస్తూ, ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

కుంట రవికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడంపై మల్లికుదుర్ల గ్రామస్థులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. "ఇది కేవలం ఒక ఉద్యోగం కాదు, ఒక బాధ్యత... ఒక సేవ. ఎన్నో కుటుంబాలకు ఆశగా నిలిచి, ఒక నిండు ప్రాణాన్ని కాపాడటం అంటే ఒక కుటుంబాన్ని నిలబెట్టడమే" అంటూ రవి సేవలను కొనియాడారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో వైద్య సహాయం అందిస్తూ మానవతా దృక్పథంతో సేవలందిస్తున్న కుంట రవి మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు పేర్కొన్నారు.

## మాకు న్యాయం చేయండి మహాప్రభో..!



- **మా భూమిలోకి వెళ్లే దారిని కబ్జా చేసి మూసివేశారు**
- **కలెక్టర్, సీపీ గ్రీవెన్స్ సెల్‌కు రైతు ఫిర్యాదు**

**స్టేషన్ ఘన్‌పూర్,అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** "మా భూమిని కాపాడండి.. మా గోడును పట్టించుకోండి" అంటూ స్టేషన్ ఘన్‌పూర్ మండలం రాఘవపురం శివారులోని తమ వ్యవసాయ భూమి వివాదంపై వడ్డేపల్లికి చెందిన కల్వచర్ల విష్ణు బుధవారం విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని పక్క భూమికి చెందిన వారు అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, తాజాగా వరంగల్ సీపీ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.విష్ణు తెలిపిన వివరాల ప్రకారం..తమ తండ్రి కల్వచర్ల మొగిలి పేరుతో 2011లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న సర్వే నంబర్లు 292/సి, 292/ఏ1, 293/ఏ, 293/బి, 292/ఏ/అ, 292/ఏ/ఆలలో మొత్తం 9 ఎకరాల 29 గుంటల వ్యవసాయ భూమి ఉందన్నారు.తమ వ్యవసాయ భూమికి వెళ్లేందుకు ఉన్న సుమారు 16 అడుగుల దారిని పక్క భూమికి చెందిన బోడ మమత ఆక్రమించి మూసివేశారని ఆరోపించారు. అంతేకాకుండా తమ భూమిలో సైతం వాటర్ ట్యాంక్‌తో పాటు ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. నిర్మాణాలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన సమయంలో వారి సూపర్వైజర్ రేవల్లి శంకర్ దుర్భాషలాడుతూ దాడికి యత్నించారని విష్ణు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తమ భూమి హద్దులు, దారికి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు రెండు నెలల క్రితం మీ సేవ కేంద్రం ద్వారా సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి భూమిని సర్వే చేసి, తమకు న్యాయం చేయడంతో పాటు భూమిని కాపాడాలని కల్వచర్ల విష్ణు వేడుకున్నారు.

## కేఎల్ఐ పంపులు నిర్విరామంగా నడిపి రైతులను ఆదుకోవాలి

- **నార్లపూర్ పంపులు ప్రారంభించకపోతే 12న వేలాది మంది రైతులతో ముట్టడి**
- **మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి**



**వనపర్తి,అక్టోబర్07( తెలంగాణ ముచ్చట్లు):** కేఎల్ఐ పంపులను నిర్విరామంగా నడిపి, జూరాల నుంచి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్లపూర్ పంపులను వెంటనే ప్రారంభించకపోతే ఈ నెల 12న వేలాది మంది రైతులతో కలిసి ముట్టడి చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. జూరాలలో నీటి లభ్యత ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేఎల్ఐ పంపులు సక్రమంగా పనిచేయకపోవడం, జూరాల నుంచి సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం వల్ల ఉమ్మడి పాలమూరు జిల్లాలో లక్షలాది ఎకరాల పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు చివరి దశలో ఉన్నందున ప్రస్తుతం సాగునీరు అత్యవసరమని, కేఎల్ఐ పంపులను సమర్థంగా నిర్వహించి చెరువులు, వాగులు, వంకలకు నీటిని అందించాలని కోరారు. జూరాలలో నీటి నిల్వలు ఉన్నప్పటికీ రైతులకు నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. కరెంటు కోతలు, నిర్వహణ లోపాల కారణంగా కేఎల్ఐ మోటార్లు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుని మూడు దశల్లో నీటి నిర్వహణ చేపట్టి పంటలను కాపాడాలని ఆయన కోరారు. నార్లపూర్ పంపులను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

**ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం**

తనపై చేస్తున్న భూకబ్జా, ఆస్తులకు సంబంధించిన ఆరోపణలపై కూడా నిరంజన్‌రెడ్డి స్పందించారు. తన ఆస్తులన్నీ చట్టబద్ధంగా, కష్టపడి సంపాదించుకున్నవేనని తెలిపారు. తనపై ఆరోపణలు చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు అధికారులను, కలెక్టర్లను, రాష్ట్ర మీడియా ప్రతినిధులను తీసుకుని బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.తనపై చేసిన ఆరోపణల్లో ఏదైనా వాస్తవమని రుజువైతే తాను బహిరంగంగా క్షమాపణ చెబుతానని అన్నారు. పానగల్ వ్యవసాయ క్షేత్రానికి సంబంధించి కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకువచ్చి తనపై ఆరోపణలు చేయించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న తనపై వ్యక్తిగత ఆరోపణలు, దుష్ప్రచారం చేయడం తగదని నిరంజన్‌రెడ్డి అన్నారు. రైతులకు సాగునీరు, విద్యుత్, ఎరువులు, రుణమాఫీ, రైతు భరోసా వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గట్టు యాదవ్, బి. లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, లక్ష్మారెడ్డి, నందిమల్ల అశోక్, కృష్ణా నాయక్, మాణిక్యం, వనం రాములు, రాళ్ల కృష్ణయ్య, గంధం పరంజ్యోతి పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

- **న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి**
- **మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్,అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ నెల 13వ తేదీ నుంచి చేపట్టనున్న సమ్మెకు తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని కోరారు.

రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఎం పరిధిలో సుమారు 17 వేల మంది ఉద్యోగులు వివిధ విభాగాల్లో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఇతర కాంట్రాక్ట్ సిబ్బంది ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

ప్రస్తుతం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పొందుతున్న వేతనాలను పెంచడంతో పాటు తగిన ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య బీమా, జీవిత బీమా సౌకర్యాలను వెంటనే కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగినా, అనారోగ్యానికి గురైనా, దురదృష్టవశాత్తూ ఉద్యోగి మరణించినా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బందిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.నేషనల్ హెల్త్ మిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న కార్యక్రమమని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం కూడా పరిశీలించాలని సూచించారు.

ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో సేవలందిస్తున్న ఉద్యోగులను కేవలం కాంట్రాక్ట్ సిబ్బందిగా కొనసాగించడం సరికాదన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలపై స్పందించి, వారి ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వినయ్ భాస్కర్ కోరారు.

వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లు, బీమా సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా వినతిపత్రం అందించిన వారిలో జేఏసీ అధ్యక్షుడు డా. మహేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. భరత్, ప్రధాన కార్యదర్శి ఎండీ రుకముద్దీన్, కార్యవర్గ సభ్యులు నరేష్, వినోద్ తదితరులు ఉన్నారు.

## దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఘన్‌పూర్!

- **35 అడుగుల భారీ రావణాసురుడి దహనానికి భూమిపూజ**
- **పండగ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు**



**స్టేషన్ ఘన్‌పూర్,అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** స్టేషన్ ఘన్‌పూర్ పట్టణంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పట్టణంలోని 14వ వార్డులో ఉన్న క్రీడా ప్రాంగణంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రావణాసుర దహన కార్యక్రమానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు.

కౌన్సిలర్ పెసరు కృష్ణవేణి సారయ్య ఆధ్వర్యంలో జరిగిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్, ఎస్సై రాజేష్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ ఏడాది దసరా ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా సుమారు 35 అడుగుల భారీ రావణాసురుడి ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పండగ వాతావరణం ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, కౌన్సిలర్లు గట్టు సంగీత రమేష్, పొన్నం స్వరూప రాజయ్య, గుర్రం హైమావతి రమేష్, వ్యాపారవేత్తలు, ప్రముఖులు బోనగిరి విద్యాసాగర్, కోఆప్షన్ సభ్యురాలు బూర్ల లత శంకర్, పట్టణ అధికార ప్రతినిధి పోశాల కృష్ణ, దిండి సత్యం, గోపాల్, దిలీప్, రామాచారి, గడ్డాల శేఖర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు షాక్.. 18 మంది బీఆర్ఎస్‌లో చేరిక

- **కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పల్లా, రాజయ్య, ఎర్రబెల్లి**

**స్టేషన్ ఘన్‌పూర్,అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గ నాయకులు శీలం శ్యామ్, ఓగ్గు రాజు ఆధ్వర్యంలో 18 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలతో కలిసి పనిచేయాలని నూతనంగా పార్టీలో చేరిన వారికి సూచించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.



**పార్టీలో చేరిన వారు**

కోటే తిరుపతి, బత్తిని సత్యనారాయణ, బొమ్మెర సంపత్, చిక్కుడు ఎల్లయ్య, పురుమాని రవి, పురుమాని వెంకన్న, ద్యాగల రాజేందర్, కోల వెంకటేష్, సముద్రాల యాకూబ్ పాషా, మినుముల నర్సయ్య, గుండె నరసయ్య, కోల గట్టయ్య, గాదె మహేష్, గాదె శివాజీ, తాళ్లపల్లి సాయిలు, గాదె ప్రణయ్, గాదె వంశీధర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు కనకం గణేష్, జబ్బార్, ఆగారెడ్డి, గుండె మల్లేష్, గాదె రాజు, చిట్టిబాబు, గట్టు కృష్ణసాయి, నమిలిగొండ అక్కిరెడ్డి అగారెడ్డి, జింక బుచ్చయ్య, పెద్దపుండ్ర సంపత్ రెడ్డి, కోల రాజయ్య, పెండాల రమేష్, పదిర శ్రవణ్, సముద్రాల చంద్రయ్య, లక్కిరెడ్డి కిషన్, లద్దునూరి ఎల్లమ్మ, ఎం.డి. బిస్మిల్లా, సముద్రాల భాగ్య, లద్దునూరి అన్నపూర్ణ, జోగులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అప్రజాస్వామికం..



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు

**హుజురాబాద్,అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే పరిస్థితులు నెలకొంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు అన్నారు. ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ తో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన తీవ్రంగా ఖండించారు.

బుధవారం సందమల్ల బాబు మీడియాతో మాట్లాడుతూ "ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం.ఆ ఓటు హక్కుకు సంబంధించిన అనుమానాలు, సందేహాలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదు" అని బాబు అన్నారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "దేశ ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం ఒక కాపలాదారు. కానీ అదే వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం ఆందోళనకరం.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు.ఈ ఆరోపణలపై ఆయన ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు.జ్ఞానేష్ కుమార్ సిఈసి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటం చేయడం లేదని బాబు అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, ఆ హక్కును అణచివేసేందుకు అరెస్టులు, నిర్బంధాలను ఉపయోగించడం సరైన విధానం కాదని బాబు అన్నారు. "రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ,ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయలేరు.దేశ ప్రజల గొంతుకను కూడా అణచివేయ లేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని సందమల్ల బాబు డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. "దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు బలంగా ఉండాలి. ఓటు హక్కు బలంగా ఉండాలంటే ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉండాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండాలి.ఈ మూడు అంశాల్లో ఎక్కడైనా అనుమానం తలెత్తితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది.అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుంది" అని సందమల్ల బాబు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# దోమలపై కౌన్సిలర్ వార్.. 9వ వార్డులో ఫాగింగ్!



- ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ముందుకు

**స్టేషన్ ఘన్‌పూర్,అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ 9వ వార్డులో దోమల నివారణ చర్యలు చేపట్టారు. వార్డులో దోమల బెడద ఎక్కువగా ఉందని గుర్తించిన కౌన్సిలర్, విప్ సంపత్ రాజ్ వెంటనే స్పందించి బుధవారం ప్రతి వీధిలో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా సంపత్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ లక్ష్యమని, ప్రజా సమస్యే తమ సమస్యగా భావించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.కౌన్సిలర్ చొరవతో వార్డులో ఫాగింగ్ చేపట్టడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, విప్ సంపత్ రాజ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చాగల్ రైతు వేదికలో రైతులకు శిక్షణ

- రైతు వేదికను సందర్శించిన కేంద్ర బృందం



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్ గ్రామంలోని రైతు వేదికలో బుధవారం రైతులకు వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు వివిధ వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించారు.

పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్ర బృందం చాగల్ రైతు వేదికను సందర్శించింది. రైతులు, అధికారులతో మాట్లాడి రైతు వేదిక ద్వారా అందుతున్న సేవలు, రైతులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, వ్యవసాయానికి సంబంధించిన సమాచారం అందిస్తున్న విధానంపై వివరాలు సేకరించింది.

రైతులకు వ్యవసాయంపై శిక్షణ, అవసరమైన సమాచారం అందించడంలో రైతు వేదికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కేంద్ర బృందం అభిప్రాయపడింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారి కరుణాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి అనిత, ఆయిల్ ఫెడ్ క్షేత్రస్థాయి అధికారి సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ ఆలయ అభివృద్ధికి రూ.3.80 కోట్ల నిధులు

- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు



**భీమదేవరపల్లి, అక్టోబర్ 07 (తెలంగాణ ముచ్చట్లు):** భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రముఖ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.3.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, నిరంతర సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి తెలిపారు.

కొత్తకొండ దేవస్థానం అభివృద్ధి అవసరాలను గుర్తించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయానికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని రాజిరెడ్డి పేర్కొన్నారు. రూ.3.80 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులతో ఆలయ ప్రాంగణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడనుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి రానుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం మరింత అభివృద్ధి చెంది, ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తరించాలని రాజిరెడ్డి ఆకాంక్షించారు.

# రైతులకు కరెంటు కట్.. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఫైర్



- వ్యవసాయానికి 6 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదు
- విద్యుత్ కోతలపై కరీంనగర్–జగిత్యాల రహదారిపై బైఠాయించి నిరసన
- 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**గంగాధర , అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే వారి ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు సుంకె రవిశంకర్ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిజం చేస్తోందని విమర్శించారు.

నిత్యం జరుగుతున్న విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతులు, చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై ఆయన బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను అందించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి కనీసం ఆరు గంటల విద్యుత్‌ను కూడా సక్రమంగా సరఫరా చేయడం లేదని మండిపడ్డారు. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో పంటకు అధికంగా నీరు అవసరమవుతుందని తెలిపారు. విద్యుత్ కోతల కారణంగా సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలతో రైతులు పొలాలకు నిప్పు పెట్టుకునే పరిస్థితి వచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.ఇకనైనా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను కనీసం 12 గంటలు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గ్రామశాఖలకు కాంగ్రెస్ నూతన అధ్యక్షుల నియామకం

- గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి- ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన గ్రామశాఖ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని నూతనంగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అప్రజాస్వామికం

- ఓటు హక్కు కోసం ప్రశ్నిస్తే అరెస్టులా?
- స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు



**స్టేషన్ ఘన్‌పూర్,అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ఓటర్ల జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు అన్నారు. ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన ఖండించారు.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో పాటు ఇండియా కూటమికి చెందిన ఎంపీలను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు ప్రభుత్వం, ఎన్నికల సంఘం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.

“ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం. ఓటు హక్కుపై అనుమానాలు, సందేహాలు వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్నికల సంఘంపై ఉంది. ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదు” అని అంబటి కిషన్ రాజు పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితాల సవరణ, ఓటు హక్కుకు సంబంధించిన అంశాల్లో పారదర్శకత పాటించాలని ఆయన కోరారు.

# టీఎంయూ హుజూరాబాద్ డిపో గౌరవాధ్యక్షుడిగా పుల్లారి ప్రభాకర్‌రావు





- కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా.. ఏకగ్రీవంగా ఎంపిక

**హుజూరాబాద్,అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) హుజూరాబాద్ డిపో గౌరవాధ్యక్షుడిగా పుల్లారి ప్రభాకర్‌రావును కార్మిక నాయకులు ఏకగ్రీవంగా నియమించారు. బుధవారం హుజూరాబాద్ బస్ డిపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుల్లారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి యూనియన్ నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, వేతనాలు, ఇతర హక్కుల సాధన కోసం యూనియన్ తరఫున పోరాటాలు కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో యూనియన్లు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో టీఎంయూ యూనియన్ గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు జీ. శ్రీనివాస్‌రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ డిపో అధ్యక్షులు ఎం. రమేష్, సీనియర్ నాయకులు కే. చక్రపాణి, ఏ. శ్రీనివాస్, టీ. శ్రీనివాస్, కే. అశోక్‌బాబు, ఏపీ రాజు, ఎన్. రవి, టీ. మహేష్, ఏపీ భాస్కర్, ఆర్. కిరణ్, ఎంవీఎస్ రెడ్డి, డిపో మెకానిక్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన రడపాక దానియేల్

- విపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోంది
- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రడపాక దానియేల్



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రడపాక దానియేల్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కేందుకు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఈసీఐనెట్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన అంశాలపై ప్రశ్నించేందుకు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న విపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని, విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే అరెస్టులకు పాల్పడ్డారని రడపాక దానియేల్ ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, విపక్ష నేతలపై నిర్బంధ చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తుందని రడపాక దానియేల్ స్పష్టం చేశారు.

# వీబీజీ రాంజీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- చిల్పూర్ ఎంపీడీవో కిరణ్ ప్రసాద్



**చిల్పూర్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వీబీజీ రాంజీ పథకం కింద మంజూరైన వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చిల్పూర్ ఎంపీడీవో కిరణ్ ప్రసాద్ సూచించారు. మండలంలోని ఉపాధి హామీ పనులను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. భూగర్భ జలాల పెంపునకు, పంటలకు నీటి కొరత లేకుండా చూడటానికి వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీడీవో తెలిపారు. ప్రతి రైతు తమ పొలాల్లో ఈ నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉపాధి హామీ పనుల ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా మండల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై ప్రత్యేక దృష్టి

- వసతి గృహాల్లో తనిఖీలు
- ఆహార నాణ్యతపై సమీక్ష
- విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** జాతీయ పోషణ మాసం-2026 కార్యక్రమాల భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా, మండల స్థాయి అధికారులు వివిధ వసతి గృహాలు, నివాస విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న పోషకాహార నాణ్యతను పరిశీలించారు. సోనాల మండలంలోని ఎస్సీ వసతి గృహం, తెలంగాణ మైనారిటీ బాలుర నివాస పాఠశాల-1, బంగారిగూడ బాలుర నివాస పాఠశాల-2, జూనియర్ కళాశాల, అర్జుని బాలికల వసతి గృహం, ఆదిలాబాద్ ఎస్సీడీడీ కళాశాల బాలుర వసతి గృహాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన పరిమాణం, నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధిలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజనం, సౌకర్యాలు, ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. ఆహార సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

తనిఖీల సందర్భంగా వంటశాలలు, భోజనశాలలు, నిల్వ గదులను పరిశీలించారు. వంటకు వినియోగిస్తున్న బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో భద్రపరచాలని, విద్యార్థులకు తాజాగా వండిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.

తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య పరిస్థితులపై కూడా సమీక్ష నిర్వహించారు. పోషణ చర్చ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక దరఖాస్తు ద్వారా తనిఖీల వివరాలను నమోదు చేశారు.

ప్రతి విద్యాసంస్థలో ఆహార నాణ్యత, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, అందుబాటులో ఉన్న వసతులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సంబంధిత వ్యవస్థలో నమోదు చేశారు. దీని ద్వారా పోషకాహార కార్యక్రమాల అమలు తీరును నిరంతరం పర్యవేక్షించవచ్చని అధికారులు తెలిపారు.

జాతీయ పోషణ మాసం సందర్భంగా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, పండ్లు, ఆకుకూరలు, పోషక విలువలు అధికంగా ఉన్న పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పోషకాహార లోపాలను తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# కిసాన్‌నగర్‌లో గులాబీ జోష్.. యువత బైక్ ర్యాలీ

- గంగుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు యువకులు
- గాంధీచౌక్ నుంచి భారీ బైక్ ర్యాలీ



**కరీంనగర్, అక్టోబర్ 7(తెలంగాణ ముచ్చట్లు ):** నగరంలోని కిసాన్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. 28, 29, 30 డివిజన్లకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్‌నగర్‌లో యువకులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

కిసాన్‌నగర్ ప్రారంభంలో ఉన్న గాంధీచౌక్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమైంది. పెద్ద సంఖ్యలో యువకులు బైక్‌లపై ర్యాలీగా తరలివచ్చారు. బీఆర్ఎస్ జెండాలు, పార్టీ నినాదాలతో ప్రాంతంలో సందడి నెలకొంది. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో గంగుల కమలాకర్‌కు ఘన స్వాగతం పలికారు. పలువురు మహిళలు ఆయన నుదుటన తిలకం దిద్ది ఆహ్వానం పలికారు. అనంతరం గంగుల కమలాకర్ స్థానిక యువకులతో కలిసి స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలోనే బాట**

అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కిసాన్‌నగర్ ప్రాంత అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బాట పడిందన్నారు. గతంలో కిసాన్‌నగర్‌కు రావాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేదని తెలిపారు. మట్టి రోడ్లు, కాలువలు, సరైన మౌలిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడేవారని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కిసాన్‌నగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కిసాన్‌నగర్‌లో సుమారు రూ.65 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**గల్లీగల్లీకీ రోడ్లు**

కిసాన్‌నగర్‌లోని గల్లీల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించామని గంగుల తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. ఏ ప్రాంతంలో ఏ సమస్య ఉన్నా గుర్తించి పరిష్కరించేందుకు అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు.

కిసాన్‌నగర్‌ను నగరంలోని ఇతర ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రజల పక్షాన నిలబడి పనిచేసిన మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకుల సేవలను ఆయన ప్రస్తావించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారని అన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన యువత**

ఈ సందర్భంగా పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పందు సుమిత్, కందుకూరి శివకుమార్, శాంబోరి శ్యామ్, సునావల్ శేఖర్, వడ్డూరి ప్రశాంత్, మెదిరి వామన్ తదితరులకు గంగుల కమలాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని కుటుంబ సభ్యులుగా భావించి గౌరవిస్తామని ఆయన తెలిపారు.

తెలంగాణ గడ్డపై పుట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తారని గంగుల పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని చెప్పారు. గతంలో కిసాన్‌నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు.

భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, కార్పొరేటర్లు యూసుఫ్, ఆలీ, మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, ఎడ్ల అశోక్, కుర్ర తిరుపతి, నాంపల్లి శ్రీనివాస్, నక్క కృష్ణ, తోట రాములు, గందె మహేష్, జంగిలి ఐజేందర్ యాదవ్, స్థానిక నాయకులు, యువకులు, కార్యకర్తలు, మహిళలు, బీఆర్ఎస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన



- **డిజిటల్ మోసాలపై ఎస్పీ సూచనలు**
- **యూనివర్సిటీలో చైతన్య కార్యక్రమం**
- **అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**
- **సైబర్ నేరాల నివారణపై వివరణ**

**సంగారెడ్డి, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** యం.ఎన్.ఆర్. యూనివర్సిటీ విద్యార్థులకు జిల్లా పోలీసు అధికారి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో సైబర్ భద్రత, డిజిటల్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. రోజువారీ జీవితంలో ఎక్కువగా ఎదురవుతున్న వివిధ రకాల ఆన్‌లైన్ మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిజిటల్ చెల్లింపులు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు. గుర్తు తెలియని లింకులు, సందేశాలు, అనుమానాస్పద దరఖాస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, రహస్య సంఖ్యలు, ధృవీకరణ సంఖ్యలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.

ఆన్‌లైన్ కొనుగోళ్ల పేరుతో జరుగుతున్న మోసాలపై కూడా విద్యార్థులకు వివరించారు. తక్కువ ధరలకు వస్తువులు ఇస్తామంటూ మోసగాళ్లు ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. విశ్వసనీయ వేదికల ద్వారా మాత్రమే కొనుగోళ్లు చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలు, పెట్టుబడి మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధిక ఆదాయం వస్తుందని చెప్పే సందేశాలు, అపరిచితుల పెట్టుబడి ఆహ్వానాలను నమ్మవద్దని హెచ్చరించారు. ఉద్యోగ అవకాశాల పేరుతో డబ్బులు కోరితే జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

రుణ దరఖాస్తుల పేరుతో పనిచేసే అనధికారిక వేదికలు, ఇతరుల పేర్లు ఉపయోగించి మోసాలకు పాల్పడే ఘటనల గురించి కూడా ఎస్పీ వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఆర్థిక మోసాలకు పాల్పడే ప్రయత్నాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తతే ఉత్తమ రక్షణ అని పరితోష్ పంకజ్ తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగిస్తూ తమ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సైబర్ నేరాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# గురుకులం, మోడల్ పాఠశాల తనిఖీ




- **విద్యా ప్రమాణాలపై కలెక్టర్ సమీక్ష**
- **విద్యార్థులతో ముచ్చటించిన అధికారి**
- **పరిశుభ్రత, భద్రతపై ఆదేశాలు**
- **నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం**

**మల్లాపూర్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** మల్లాపూర్ మండలంలోని గిరిజన మినీ గురుకులం, తెలంగాణ మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సందర్శించి పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో జరుగుతున్న బోధన తీరును పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. పాఠ్యాంశాలపై అవగాహన, ఉపాధ్యాయుల బోధన, విద్యా సౌకర్యాలపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్యకరమైన వాతావరణం విద్యార్థుల అభ్యాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం భోజనశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రంగా ఆహారం తయారు చేసి అందించాలని ఆదేశించారు.

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

# పెరుగుతున్న వృద్ధుల ఒంటరితనం

- **మారుతున్న కుటుంబ వ్యవస్థ ప్రభావం**
- **ఉమ్మడి కుటుంబాల క్షీణత**
- **భావోద్వేగ బంధాల బలహీనత**
- **వృద్ధులపై మానసిక ప్రభావం**
- **సమాజం తీసుకోవాల్సిన బాధ్యత**



**డెస్క్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ఒకప్పుడు కుటుంబానికి పెద్దదిక్కుగా, అనుభవానికి నిలయంగా, నిర్ణయాలకు మార్గదర్శకులుగా నిలిచిన వృద్ధులు నేడు అనేక కుటుంబాల్లో ఒంటరితనంతో జీవించాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కాలం మారుతోంది, జీవన విధానాలు మారుతున్నాయి, కుటుంబ వ్యవస్థలోనూ గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్పుల ప్రభావం అత్యంత ఎక్కువగా వృద్ధులపై పడుతోంది. భౌతికంగా అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ, ఆప్యాయంగా మాట్లాడే మనిషి లేకపోవడం, తమ మాట వినేవారు లేకపోవడం, కుటుంబ సభ్యులతో సమయం గడపలేకపోవడం వంటి కారణాలు వారిని మానసికంగా కుంగదీస్తున్నాయి.

గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ భారతీయ సమాజానికి బలమైన పునాది. ఒకే ఇంట్లో తాతలు, అమ్మమ్మలు, తల్లిదండ్రులు, పిల్లలు కలిసి జీవించేవారు. కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఒకరికి ఒకరు అండగా ఉండేవారు. వృద్ధులు పిల్లలకు విలువలు నేర్పించేవారు. కుటుంబ నిర్ణయాల్లో వారి అభిప్రాయానికి గౌరవం ఉండేది. కానీ కాలక్రమేణా చిన్న కుటుంబాల సంస్కృతి పెరగడంతో ఉమ్మడి కుటుంబాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఉపాధి, విద్య, ఉద్యోగ అవకాశాల కోసం యువత పట్టణాలు, విదేశాలకు వెళ్లడంతో వృద్ధులు గ్రామాల్లో లేదా నగరాల్లో ఒంటరిగా మిగిలిపోతున్నారు.

ప్రస్తుతం కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో ఉన్నా కూడా భావోద్వేగ దూరం పెరుగుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జీవన పోరాటంలో నిమగ్నమైన యువతకు సమయం లేకపోవడం, ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తమ తమ పనుల్లో మునిగిపోవడం వల్ల వృద్ధులతో మాట్లాడే సమయం తగ్గుతోంది. ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కబుర్లు చెప్పుకుంటూ గడిపిన గంటలు ఇప్పుడు దూరవాణులు, దృశ్య పరికరాలు, ఇతర వ్యాపకాల మధ్య కనుమరుగవుతున్నాయి. ఫలితంగా వృద్ధులు ఇంట్లోనే ఉన్నా ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు.

ఒంటరితనం కేవలం ఒక భావోద్వేగ సమస్య మాత్రమే కాదు. అది ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువ కాలం ఒంటరిగా ఉండే వృద్ధుల్లో ఆందోళన, నిరాశ, నిద్రలేమి, జ్ఞాపకశక్తి సమస్యలు పెరిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొన్నిసార్లు ఇది శారీరక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. మనసుకు సంతోషం లేకపోతే శరీర ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది. అందుకే వృద్ధుల మానసిక ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

వృద్ధులు తమ జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని కుటుంబాలను నిలబెట్టారు. పిల్లల భవిష్యత్తు కోసం తమ అవసరాలను త్యాగం చేశారు. అలాంటి వారు జీవిత చరమాంకంలో ప్రేమ, గౌరవం, ఆప్యాయత కోరుకోవడం సహజం. కానీ కొన్ని సందర్భాల్లో వారిని భారంగా భావించడం, వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం, వారిని నిర్ణయాల నుంచి దూరంగా ఉంచడం వంటి పరిస్థితులు బాధాకరంగా మారుతున్నాయి. ఇది కుటుంబ బంధాలను బలహీనపరచడమే కాకుండా సమాజ విలువల క్షీణతకు సంకేతంగా కూడా భావించవచ్చు.

అయితే ప్రతి కుటుంబం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటుందని చెప్పలేం. చాలా కుటుంబాల్లో వృద్ధులను గౌరవిస్తూ, వారి అనుభవాలను కుటుంబ సంపదగా భావిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఇలాంటి కుటుంబాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. వృద్ధులను ప్రేమతో చూసుకోవడం కేవలం బాధ్యత మాత్రమే కాదు, అది సంస్కారం కూడా. ఈ భావన మరింత బలపడాల్సిన అవసరం ఉంది.

వృద్ధుల ఒంటరితనాన్ని తగ్గించడంలో కుటుంబంతో పాటు సమాజం కూడా కీలక పాత్ర పోషించాలి. వృద్ధుల కోసం ప్రత్యేక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, సామాజిక వేదికలు ఏర్పాటు చేయడం ద్వారా వారిలో ఉత్సాహాన్ని పెంచవచ్చు. తమ వయస్సు వారితో కలిసే అవకాశాలు పెరిగితే ఒంటరితనం గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంఘాలు ఈ దిశగా మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

సాంకేతిక పరిజ్ఞానం కూడా వృద్ధులకు కొంత ఉపశమనం కలిగించగలదు. దూర ప్రాంతాల్లో ఉన్న పిల్లలు, మనవలు తరచూ మాట్లాడడం, దృశ్య మాధ్యమాల ద్వారా వారితో సమయం గడపడం ద్వారా భావోద్వేగ బంధాలు కొనసాగించవచ్చు. అయితే సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యక్ష అనుబంధానికి ప్రత్యామ్నాయం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక ఆప్యాయమైన పలకరింపు, పక్కన కూర్చొని మాట్లాడిన కొన్ని నిమిషాలు వారికి ఎంతో ఆనందాన్ని ఇస్తాయి.

భారతీయ సంస్కృతిలో పెద్దలకు గౌరవం ఇవ్వడం అత్యున్నత విలువగా భావిస్తారు. కుటుంబ వ్యవస్థ ఎంత మారినా ఈ విలువలు నిలిచి ఉండాలి. వృద్ధులు కేవలం కుటుంబ సభ్యులు మాత్రమే కాదు, వారు అనుభవాల నిధి, సంస్కృతి వారసత్వానికి ప్రతీక. వారి జీవిత అనుభవాలు కొత్త తరాలకు మార్గనిర్దేశం చేస్తాయి. అందుకే వారిని కుటుంబ కేంద్రబిందువుగా భావించే సంస్కృతి మరింత బలోపేతం కావాలి.

వృద్ధుల ఒంటరితనం అనేది వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, సామాజిక సమస్య కూడా. కుటుంబ బంధాలు బలహీనపడుతున్నాయనే హెచ్చరికగా దీనిని చూడాలి. వృద్ధులకు అవసరమైన ప్రేమ, గౌరవం, ఆప్యాయత, భద్రత కల్పించడం ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత. మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన విధానాలు మారవచ్చు, కానీ మానవ సంబంధాలు, కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం ఎన్నటికీ మారకూడదు. అదే ఆరోగ్యకరమైన కుటుంబ వ్యవస్థకు, బలమైన సమాజ నిర్మాణానికి నిజమైన పునాది.

# అవగాహనతోనే డిస్లెక్సియాపై విజయం

- **నేర్చుకునే ప్రక్రియలో ప్రత్యేక సవాలు**
- **చిన్నారుల్లో ముందస్తు గుర్తింపు అవసరం**
- **సహకారంతో సాధ్యమయ్యే అభివృద్ధి**
- **సమాజంలో అవగాహన పెరగాల్సిన అవసరం**



**డెస్క్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో డిస్లెక్సియా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చదవడం, రాయడం, పదాలను గుర్తించడం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే వ్యక్తుల సమస్యలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. డిస్లెక్సియా అనేది ఒక అభ్యాస సంబంధిత పరిస్థితి. ఇది తెలివితేటల లోపానికి సంకేతం కాదు. సాధారణంగా మిగతా పిల్లల మాదిరిగానే ఆలోచించే సామర్థ్యం ఉన్నప్పటికీ, అక్షరాలు, పదాలు, వాక్యాలను అర్థం చేసుకోవడంలో కొంత ప్రత్యేక సహాయం అవసరమవుతుంది. సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఉంటే డిస్లెక్సియాతో ఉన్నవారు కూడా జీవితంలో గొప్ప విజయాలు సాధించగలరని నిపుణులు చెబుతున్నారు. డిస్లెక్సియా ఉన్న పిల్లలు చదివేటప్పుడు అక్షరాలను తారుమారు చేయడం, పదాలను సరిగా గుర్తించలేకపోవడం, వ్రాయడంలో తప్పులు చేయడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కొన్నిసార్లు ఒకే పదాన్ని పదేపదే తప్పుగా చదవడం లేదా అక్షరాల క్రమాన్ని మార్చి పలకడం జరుగుతుంది. దీనివల్ల చదువులో వెనుకబడుతున్నారనే అపోహ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే ఇది మేధస్సుకు సంబంధించిన సమస్య కాదని, ప్రత్యేక అభ్యాస పద్ధతులు అవసరమయ్యే పరిస్థితి మాత్రమేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు, యువకులు, పెద్దలు డిస్లెక్సియాతో జీవిస్తున్నారు. చాలా సందర్భాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ పరిస్థితి గుర్తించబడకుండా మిగిలిపోతుంది. చదువులో ఇబ్బందులు ఎదురవుతున్న పిల్లలను మందలించడం, ఇతరులతో పోల్చడం వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందువల్ల సమస్యను గుర్తించి వారికి తగిన సహకారం అందించడం అత్యంత ముఖ్యమని విద్యావేత్తలు సూచిస్తున్నారు. చిన్న వయస్సులోనే డిస్లెక్సియాను గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. అక్షరాలు గుర్తుపెట్టుకోవడంలో ఇబ్బంది, పదాలను పలకడంలో సమస్య, చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడంలో ఆలస్యం, వ్రాయడంలో ఎక్కువ తప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిపుణులను సంప్రదించడం మంచిది. ప్రారంభ దశలోనే ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా పిల్లల అభ్యాస సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చు. డిస్లెక్సియాతో ఉన్న పిల్లలకు సహనంతో బోధించడం చాలా అవసరం. సాధారణ బోధన విధానాలతో పాటు దృశ్యాలు, శబ్దాలు, కార్యాచరణల ఆధారంగా బోధించే ప్రత్యేక పద్ధతులు మంచి ఫలితాలను ఇస్తాయి. ప్రతి చిన్న పురోగతిని ప్రోత్సహించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నిపుణులు కలిసి పనిచేస్తే పిల్లలు తమ సామర్థ్యాన్ని పూర్తిగా వెలికితీయగలరు. డిస్లెక్సియా ఉన్నవారిలో అనేక ప్రత్యేక ప్రతిభలు కూడా కనిపిస్తాయి. సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, కళాత్మక ప్రతిభ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసే సామర్థ్యం వంటి లక్షణాలు చాలామందిలో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన పలువురు ప్రముఖులు కూడా డిస్లెక్సియాతో జీవించిన వారేనని పరిశోధనలు సూచిస్తున్నాయి. విద్యాసంస్థల్లో సమగ్ర విద్యా విధానాలను అమలు చేయడం ద్వారా డిస్లెక్సియా ఉన్న విద్యార్థులకు మరింత మద్దతు అందించవచ్చు. ప్రత్యేక పరీక్షా సౌకర్యాలు, అదనపు సమయం, ప్రత్యామ్నాయ బోధన పద్ధతులు, వ్యక్తిగత శ్రద్ధ వంటి చర్యలు వారి విద్యాభ్యాసాన్ని సులభతరం చేస్తాయి. ప్రతి విద్యార్థి అవసరాలను గుర్తించి తగిన సహకారం అందించడం విద్యా వ్యవస్థ బాధ్యతగా నిపుణులు పేర్కొంటున్నారు. సమాజంలో డిస్లెక్సియా గురించి ఇంకా అనేక అపోహలు ఉన్నాయి. చదవలేకపోవడం అంటే తెలివితేటలు తక్కువగా ఉన్నాయని భావించడం పూర్తిగా తప్పు. డిస్లెక్సియా ఉన్న వ్యక్తులు కూడా ఇతరుల మాదిరిగానే నేర్చుకునే సామర్థ్యం కలిగి ఉంటారు. కేవలం నేర్చుకునే విధానం కొంత భిన్నంగా ఉంటుంది. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవడం ద్వారా వివక్ష, అపోహలను తగ్గించవచ్చు. డిస్లెక్సియా అవగాహన కార్యక్రమాలు ఈ పరిస్థితిపై సరైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# పత్తి కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలి

- **రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**
- **అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**గద్వాల, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** జిల్లాలో పత్తి పంట సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. కాటన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పత్తి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. రైతుల శ్రమకు తగిన విలువ లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. జిల్లాలో గద్వాల ప్రాంతంలో రెండు, ఆలంపూర్ నియోజకవర్గంలో ఒక పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ రైతులు ఎంతో కష్టపడి పంటను సాగు చేశారని పేర్కొన్నారు. అందువల్ల రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతుల ప్రయోజనాలే ప్రధానంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్ పత్తికి నిర్ణయించిన మద్దతు ధర రూ. 8,667గా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా తూనికలు, కొలతల శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు తీసుకొచ్చే పత్తికి సరైన బరువు నమోదు కావాలని, నాణ్యత నిర్ధారణ ప్రక్రియ కూడా పారదర్శకంగా ఉండాలని సూచించారు. పత్తి నిల్వలు అధికంగా ఉండే నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు అవసరమని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా రవాణా, విద్యుత్, పోలీసు తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి పత్తి అక్రమంగా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రజలే కుటుంబం.. సేవే లక్ష్యం




- **పేరూరు ప్రజల మనసు గెలిచిన ఎస్సై కృష్ణ ప్రసాద్**
- **బదిలీతో కన్నీటి వీడ్కోలు.. చెరగని అనుబంధం**

**వాజేడు, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై ములుగు జిల్లా కేంద్రానికి వెళ్తున్న గుర్రం కృష్ణ ప్రసాద్‌కు పేరూరు, ధర్మవరం, చంద్రుపట్ల గ్రామాల నాయకులు, ప్రజలు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించి ఘనంగా సాగనంపారు.

**మీరు–మేము కాదు.. మనమంతా ఒక కుటుంబం**

ఎస్సై కృష్ణ ప్రసాద్ ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించి సేవలందించారని నాయకులు పేర్కొన్నారు. పోలీసులంటే భయపడే పరిస్థితి కాకుండా, ప్రజలకు అండగా నిలిచే ప్రజాసేవకుడిగా ఆయన విధులు నిర్వర్తించారని తెలిపారు. ప్రజల సమస్యలను ఓపికగా విని, అందరికీ అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు.

**అన్యాయంపై కఠినంగా.. ప్రజలపై ఆప్యాయంగా**

అన్యాయాన్ని అరికట్టడంలో కఠినంగా వ్యవహరిస్తూనే, అవసరమైన వారికి మానవతా దృక్పథంతో అండగా నిలిచారని నాయకులు తెలిపారు. సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు.

**అంబాల నుంచి పోలీస్ శాఖ వరకు ప్రస్థానం**

అంబాల గ్రామంలో జన్మించిన కృష్ణ ప్రసాద్ విద్యాభ్యాసం పూర్తి చేసి పోలీస్ శాఖలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. రేగొండ, ఏటూరునాగారం తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించిన అనంతరం పేరూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. కర్తవ్యనిబద్ధత, సేవాభావంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందారని నాయకులు తెలిపారు.

**పేరూరుతో ప్రత్యేక అనుబంధం**

పేరూరులో విధులు నిర్వహించిన కాలంలో ప్రజలతో ఏర్పడిన ఆత్మీయ అనుబంధం ప్రత్యేకమని నాయకులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, సేవాభావానికి గుర్తింపుగా ఆయన పలు అవార్డులు, ప్రశంసలు అందుకున్నారని గుర్తుచేశారు.

**ఆత్మీయతకు గుర్తుగా బహుమతి**

కృష్ణ ప్రసాద్‌తో ఏర్పడిన అనుబంధానికి గుర్తుగా శేషు, నరసింహారావు, రజిత, రాకేష్ తదితరులు ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

**"పేరూరు ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోను"**

ఈ సందర్భంగా ఎస్సై కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. పేరూరు ప్రజలతో ఒక కుటుంబ సభ్యుడిలా కలిసిమెలిసి పనిచేశానని, బదిలీపై ఇక్కడి నుంచి వెళ్లడం బాధగా ఉందన్నారు. తనను అర్థం చేసుకుని ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన పేరూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఎక్కడ పనిచేసినా పేరూరు ప్రజల ప్రేమాభిమానాలను, వారితో ఏర్పడిన అనుబంధాన్ని మరిచిపోనని అన్నారు.

**కన్నీటి వీడ్కోలు.. చెరగని జ్ఞాపకం**

వీడ్కోలు కార్యక్రమంలో ప్రజలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఎస్సై కృష్ణ ప్రసాద్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్న పలువురు నాయకులు, ప్రజలు కూడా భావోద్వేగానికి లోనయ్యారు. కృష్ణప్రసాద్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పేరూరు ప్రజలు, నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పేరూరు, ధర్మవరం, చంద్రుపట్ల గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి మోసాలు, నకిలీ పత్రాల ముఠాల గుట్టురట్టు




- **నలుగురు నిందితుల అరెస్టు**
- **నకిలీ ముద్రలు, పత్రాల స్వాధీనం**
- **భారీ మోసాలపై దర్యాప్తు ముమ్మరం**
- **పరారీలో ఉన్న వారి కోసం గాలింపు**

**హైదరాబాద్, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజిగిరి, ఎల్‌బీ నగర్ పరిధిలో ఆస్తి మోసాలు, నకిలీ పత్రాల తయారీకి పాల్పడుతున్న రెండు ముఠాలను ప్రత్యేక దళాలు, సంబంధిత పోలీసు బృందాలు సంయుక్తంగా ఛేదించాయి. ఈ కేసులో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని భారీ మొత్తంలో నకిలీ పత్రాలు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా నిందితులు ఇతరుల పేర్లతో వేషధారణ చేసి, నకిలీ సంతకాలు, నకిలీ ప్రభుత్వ ముద్రలను ఉపయోగించి ఆస్తి లావాదేవీలకు సంబంధించిన పత్రాలను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ పత్రాల ఆధారంగా మోసపూరితంగా ఆస్తుల బదిలీలు, కొనుగోలు విక్రయాలు నిర్వహించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

నిందితుల వద్ద నుంచి 63 రబ్బరు ముద్రలు, ముద్రణ పరికరాలు, న్యాయపరమైన పత్రాల కోసం ఉపయోగించే స్టాంపు పత్రాలు, కంప్యూటర్లు, ముద్రణ యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా తొమ్మిది ప్రమాదకర ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ ముఠాలు దీర్ఘకాలంగా నకిలీ పత్రాల తయారీ, ఆస్తి మోసాలకు పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. నకిలీ ప్రభుత్వ గుర్తులు, అధికారిక ముద్రలను ఉపయోగించి ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు.

ఈ కేసుకు సంబంధించి మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ముఠాలతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులు, ఇప్పటివరకు జరిగిన మరిన్ని అనుమానాస్పద ఆస్తి లావాదేవీలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఆస్తుల కొనుగోలు, విక్రయాల సమయంలో ప్రజలు సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి, అధికారిక ధృవీకరణ అనంతరమే లావాదేవీలు చేపట్టాలని పోలీసులు సూచించారు. ఈ కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# ఈవీఎం భద్రతపై కలెక్టర్ ఆదేశాలు

- **గోదాంను నెలవారీగా తనిఖీ**
- **రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలన**
- **అప్రమత్తంగా ఉండాలని సూచన**
- **ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం**



**ములుగు, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా అధికారులు, భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భద్రత, పారదర్శకత అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని ఈవీఎం గోదాంను బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారీ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలు, ఓటరు ధృవీకరణ యంత్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్నారో లేదో సమీక్షించారు.

గోదాం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, నిఘా వ్యవస్థలు, ప్రవేశ నియంత్రణ చర్యలను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో నిర్లక్ష్యానికి అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో ఈవీఎంల భద్రత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అందుకే నిరంతర పర్యవేక్షణ, క్రమానుగత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేపట్టడం ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. గోదాంలో భద్రపరిచిన యంత్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి ప్రక్రియను నిబంధనల మేరకు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అధికారులు, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈవీఎంల భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



- **వేయి స్తంభాల దేవాలయంలో ఘన వేడుకలు**
- **ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి**
- **ఎమ్మెల్యే నాయిని పోస్టర్ విడుదల**
- **భక్తులు పాల్గొనాలని ఆహ్వానం**

**హనుమకొండ, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ రుద్రేశ్వర దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉత్సవ నిర్వాహకులతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, చారిత్రక ప్రాధాన్యం కలిగిన వేయి స్తంభాల దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కటాక్షం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో శాంతి, ఆనందం నెలకొనాలని ప్రార్థించారు. ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారిని వివిధ అలంకారాల్లో దర్శించుకునే అవకాశం భక్తులకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వేదపారాయణాలు, భక్తి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దర్శనం, పూజా కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, కోన శ్రీకర్, పల్లం రమేష్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఇల్లందు ఆసుపత్రిలో పరిశుభ్రత కార్యక్రమం





- **స్పెషల్ క్యాంపెయిన్–6లో భాగంగా నిర్వహణ**
- **పరిశుభ్రతపై అవగాహన కల్పించిన అధికారులు**
- **ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బంది**
- **ఆరోగ్యకర వాతావరణానికి ప్రాధాన్యం**

**ఇల్లందు, అక్టోబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** సింగరేణి ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో స్పెషల్ క్యాంపెయిన్-6లో భాగంగా బుధవారం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరుస్తూ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పరిశుభ్రమైన వాతావరణం ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణం, భవనాల పరిసర ప్రాంతాలు, రహదారులు, ఖాళీ ప్రదేశాలను శుభ్రపరిచారు. వ్యర్థాలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఆసుపత్రి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.పరిశుభ్రత ఆరోగ్యానికి తొలి అడుగని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా వ్యాధుల వ్యాప్తిని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు కూడా పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ, వ్యర్థాల సరైన నిర్వహణ, పరిశుభ్రత వంటి అంశాల్లో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రమైన పరిసరాలు ఎంతో అవసరమని వివరించారు. "పరిశుభ్రమైన కార్యాలయం - ఆరోగ్యకరమైన వాతావరణం" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరవేశారు. ఉద్యోగులు తమ కార్యాలయాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రత పట్ల బాధ్యతాయుత దృక్పథం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. స్పెషల్ క్యాంపెయిన్-6లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొని పరిశుభ్రతపై తమ నిబద్ధతను చాటిచెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in